10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం 17 సెప్టెంబర్ 2024 పేజీలు 8





## బౌరంపేట్ లక్ష్మీ నగర్‌లో...

# వినాయక నిమజ్జనం



లక్ష్మీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం..

రూ.93 వేలకు లడ్డును కైవసం చేసుకున్న స్థానికుడు "తిరుపతి రెడ్డి"..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** దుండిగల్ మండలం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని లక్ష్మీ నగర్‌లో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథున్ని నిమజ్జనం చేశారు.. కాలనీలో "లక్ష్మి గణేష్ ఉత్సవ కమిటీ" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని ఆదివారం రాత్రి నిమజ్జనం చేసినట్లు కమిటీ సభ్యులు సత్యనారాయణ చారి, శ్రీశైలం తెలిపారు.. తొమ్మిది రోజులు స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డును దక్కించుకునేందుకు భక్తులు పోటీ పోటీగా వేలంపాటలో పాల్గొనగా..! ఆదివారం సాయంత్రం ఉత్సవ కమిటి నిర్వహించిన వేలంపాటలో స్థానిక లక్ష్మి నగర్ వాసి తిరుపతి రెడ్డి అనే వ్యక్తి రూ.93 వేలకు లడ్డును కైవసం చేసుకున్నారు.. తిరుపతి రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం, లడ్డు వేలంలో పాల్గొన్నారు.. లడ్డును దక్కించుకున్న తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు లడ్డును శిరస్సుపై మోసుకుని ఊరేగింపుగా బయలుదేరి వెళ్ళారు.. ఆదివారం వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళ్ళి మల్లంపేట్ కత్వ చెరువులో అర్ధరాత్రి నిమజ్జనం కార్యక్రమం ముగించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సత్యనారాయణ చారి, ఎం.ఆంజనేయులు, శ్రీశైలం తెలిపారు..

## జీనోమ్ వ్యాలీలో..

# లారస్ ల్యాబ్స్ ప్రారంభం..

- రూ.3 వేల కోట్ల పెట్టుబడులు..10 వేల ఉద్యోగాల కల్పనే టార్గెట్..
- లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..
- భారతదేశంలో ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలలో ఒకటైన లారస్ ల్యాబ్స్..
- 3జివి అనేది ప్రపంచంలోని మొట్టమొదటి ఈడిజిఇ అడ్వాన్స్‌డ్ సర్టిఫైడ్ లైఫ్ సైన్సెస్ సౌకర్యం కలది..
- ఆసియాలో అగ్రగామి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణను మరింత సుస్థిరం చేస్తుందన్న మంత్రి.



-2 లో

## హైదరాబాద్‌లో గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్

వివరాలు 4లో..

## నిమజ్జనంలో ఎలాంటి

# లోటుపాట్లు ఉండొద్దు

నిమజ్జన ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ రూంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. గ్రేటర్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు అధికారులు. ట్యాంక్ బండ్ తో పాటు.. ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. పర్యవక్షణతోపాటు.. ప్రతీగంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అలెర్ట్ చేయాలని ఆదేశించారు.







- రూ.3 వేల కోట్ల పెట్టుబడులు..10 వేల ఉద్యోగాల కల్పనే టార్గెట్..
- లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..
- భారతదేశంలో ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలలో ఒకటైన లారస్ ల్యాబ్స్..
- 3జివి అనేది ప్రపంచంలోని మొట్టమొదటి ఈడిజిఇ అడ్వాన్స్‌డ్ సర్టిఫైడ్ లైఫ్ సైన్సెస్ సౌకర్యం కలది..
- ఆసియాలో అగ్రగామి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణను మరింత సుస్థిరం చేస్తుందన్న మంత్రి.

# జీనోమ్ వ్యాలీలో ...
# లారస ల్యాబ్స్ ప్రారంభం



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** ఆసియాలోనే లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణలకు తెలంగాణను ప్రధాన కేంద్రంగా నిలబెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక దృష్టి సారించిందని పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు తెలిపారు.. సోమవారం జీనోమ్ వ్యాలీలో రెండు అత్యాధునిక లైఫ్ సైన్సెస్ సౌకర్యాలను ప్రారంభించారు.. ప్రతిష్టాత్మక కొత్త పరిశోధనా ప్రాంగణమైన బయోపోలిస్ ప్రారంభోత్సవానికి ఆయన అధ్యక్షత వహించారు.. భారతదేశంలోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలలో ఒకటైన "లారస్ ల్యాబ్స్" ద్వారా కొత్త పరిశోధనా అభివృద్ధి సౌకర్యాన్ని మంత్రి శ్రీదర్ బాబు ప్రారంభించారు.. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ ఫార్ములేషన్‌లను అభివృద్ధి చేయడంలో నాయకత్వానికి పేరుగాంచిన లారస్ ల్యాబ్స్ తన ఆవిష్కరణ సామర్థ్యాలను విస్తరిస్తూనే ఉంది. ఇటీవల, లారస్ ల్యాబ్స్ ప్రముఖ యూరోపియన్ కంపెనీ కెఆర్‌కెఏ భాగస్వామ్యంతో అత్యాధునిక తయారీ సౌకర్యాన్ని ప్రకటించింది. రాబోయే మాన్యుఫ్యాక్చరింగ్ సదుపాయం, కొత్త ఆర్ అండ్ డి సౌకర్యం, రాబోయే 4 సంవత్సరాల్లో ఐఎన్ఆర్ రూ.2,250 కోట్ల పెట్టుబడిని సూచిస్తుందని తెలిపారు.. సుమారు 2800 ఉద్యోగాలను సృష్టిస్తుందని, ఇది భారతదేశంలో ప్రపంచ వేదికపై అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించే లక్ష్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని కొనియాడారు..





## రూ.105 కోట్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడితో 1 వెయ్యికి పైగా కొత్త ఉద్యోగాలు..

డి.శ్రీధర్ బాబు 1.50 లక్షా యాభై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో బహుళ అద్దె లైఫ్ సైన్సెస్ సదుపాయం 3జివిని ప్రారంభించారు. ముఖ్యంగా, 3జివి అనేది ప్రపంచంలోని మొట్టమొదటి ఈడిజిఈ అడ్వాన్స్‌డ్ సర్టిఫైడ్ లైఫ్ సైన్సెస్ సౌకర్యం.. ఈ రంగంలో స్థిరమైన మౌలిక సదుపాయాల కోసం ప్రపంచ ప్రమాణాలతో ఐఎన్ఆర్ రూ.105 కోట్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడితో, తద్వారా 1 వెయ్యికి పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించడంతోపాటు, డైనమిక్ స్టార్టప్‌ల నుండి స్థాపించబడిన గ్లోబల్ ప్లేయర్‌ల వరకు అన్ని పరిమాణాల కంపెనీలకు ఈ సౌకర్యం అత్యాధునిక ప్రయోగశాల స్థలాలను అందిస్తుంది.. పరిశోధనా సంస్థలు, ఫార్మాస్యూటికల్ దిగ్గజాలు, స్టార్టప్‌ల మధ్య సహకారానికి మద్దతుగా రూపొందించబడిన 10 లక్షల చదరపు అడుగుల అధునాతన ల్యాబ్ స్థలాలను అందించే..! బయోపోలిస్‌ను 8.5 ఎకరాల పరిశోధనా ప్రాంగణాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. ఐఎన్ఆర్ 700 కోట్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడితో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 6,500 ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా వేశారు.. ఇది ఆసియాలో అగ్రగామి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ స్థితిని సుస్థిరం

-3లో

# జీనోమ్ వ్యాలీలో.. లారస్ ల్యాబ్స్ ప్రారంభం..





## పలు కంపెనీల ప్రతినిధులతో.. మంత్రి ఉన్నత స్థాయి చర్చ..

జీనోమ్ వ్యాలీ భవిష్యత్తు అభివృద్ధిపై దృష్టి సారించి, భారత్ బయోటెక్, సింజీన్, బయోలాజికల్ ఇ, జాంప్ ఫార్మా మొదలైన కంపెనీలకు చెందిన 30-40 మంది పరిశ్రమలకు చెందిన కీలక ప్రతినిధులతో మంత్రి శ్రీదర్ బాబు ఉన్నత స్థాయి చర్చలు జరిపారు.. సంభాషణలు మౌలిక సదుపాయాల నవీకరణల చుట్టూ తిరుగుతాయి మరియు మరింత ఆవిష్కరణ-ఆధారితతను పెంపొందించాయి.. ఈ చర్చలు జీనోమ్ వ్యాలీని నిరంతరం అభివృద్ధి చేయాలనే తెలంగాణ విశాల దృక్పథంలో భాగంగా ఉన్నాయి, ఇది ప్రపంచవ్యాప్తంగా లైఫ్ సైన్సెస్ ఫార్మాస్యూటికల్ కంపెనీలకు ప్రధాన గమ్యస్థానంగా ఉండేలా చూస్తుందని అన్నారు.. సిఈటిపి కొత్త రోడ్ నెట్‌వర్క్, ఇప్పటికే ఉన్న రోడ్ల విస్తరణ, జీనోమ్ వ్యాలీ మొత్తం పారిశుధ్యం, సౌందర్యాన్ని మెరుగుపరచడం వంటి మౌలిక సదుపాయాల నవీకరణలను మంత్రి ప్రతిపాదించారు.. జీనోమ్ వ్యాలీ సజావుగా పనిచేయడమే కాకుండా ప్రపంచాన్ని చూసేందుకు పరిశ్రమ భాగస్వాములను ప్రభుత్వంతో భాగస్వామ్యం చేయాలని ప్రోత్సహించారు.

## ఆర్ అండ్ డి సెంటర్‌లు.. 3 జివి వంటి సౌకర్యాలు..

డి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "తెలంగాణ నిజంగా ఆసియాలోనే అపెక్స్ లైఫ్ సైన్సెస్ డెస్టినేషన్‌గా అవతరించిందని, "లారస్ ల్యాబ్స్" కొత్త తయారీ, ఆర్ అండ్ డి సెంటర్‌లు మరియు 3 జివి వంటి సౌకర్యాలతో, తాము ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను మాత్రమే సృష్టిస్తున్నామని అన్నారు.. గత రెండు దశాబ్దాలుగా, తెలంగాణ లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీకి ప్రధాన గమ్యస్థానంగా పరిణామం చెందింది. ఈ పరివర్తనకు కేంద్రంగా ఉన్న జీనోమ్ వ్యాలీ 200 కంటే ఎక్కువ కంపెనీలకు నిలయంగా ఉంది, ఇది యుఎస్, యూరప్‌లోని గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌లకు పోటీగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తోంది. తెలంగాణ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, టాలెంట్ పూల్ మరియు అనుకూలమైన విధానాలు బహుళజాతి సంస్థలు, అత్యాధునిక స్టార్టప్‌లు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసిలు) మరియు పరిశోధనా సంస్థలను ఒకే విధంగా ఆకర్షించాయి..

**మౌలిక సదుపాయాలు, పరిశోధనా సామర్థ్యాలు, ఇన్నోవేషన్ హబ్‌లలో నిరంతర పెట్టుబడులతో, తెలంగాణ తన లైఫ్ సైన్సెస్ రంగం వృద్ధిని వేగవంతం చేస్తోందని మంత్రి అన్నారు.. తెలంగాణను ప్రపంచ పరిశ్రమలో అగ్రగామిగా నడిపిస్తోంది. తెలంగాణ ఇప్పుడు ఆసియాలో అగ్రగామి లైఫ్ సైన్సెస్ హబ్‌గా స్థిరపడింది, ఆవిష్కరణలు, సహకారం మరియు పెట్టుబడి కోసం సాటిలేని అవకాశాలను అందిస్తోంది..**





# హైదరాబాద్‌లో గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్

**హైదరాబాద్ పెన్ పవర్:**భాగ్యనగరంలో వినాయకుల నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి రెండ్రోజులపాటు హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. శోభాయాత్ర జరిగే ప్రధాన రహదారుల గుండా ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని హైదరాబాద్ సీపీ ఆనంద్ తెలిపారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షల దృష్ట్యా.. వాహనదారులు అల్టర్నేట్ రూట్లలో వెళ్లాలని సూచించారు.

బాలాపూర్ నుంచి గుర్రం చెరువు ట్యాంక్ పై ఉన్న కట్టమైసమ్మ ఆలయం దగ్గర ప్రధాన ఊరేగింపు.. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించనుంది. కేశవగిరి, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్, MBNR ఎక్స్ రోడ్, ఫలక్ నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జ్, ఆలియాబాద్ మీదుగా చార్మినార్ వైపు ప్రధాన ఊరేగింపురానున్నది. చార్మినార్, మదీనా, అఫ్జల్ గంజ్, MJ మార్కెట్, అబిడ్స్ ఎక్స్ రోడ్ నుంచి బషీర్ బాగ్, లిబర్టీ జంక్షన్ మీదుగా NTR మార్గ్, అంబేద్కర్ విగ్రహం వైపు శోభాయాత్ర కొనసాగుతుంది.

సికింద్రాబాద్ నుంచి ఊరేగింపుగా వచ్చే గణేష్ శోభాయాత్రం వాహనాలను సంగీత్ థియేటర్, ప్యాట్నీ, ప్యారడైజ్ జంక్షన్, MGరోడ్డు, కర్బలా మైదాన్, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్డుకు మళ్లించనున్నారు. చిలకలగూడ కూడలి నుంచి గాంధీ హాస్పిటల్, RTCఎక్స్ రోడ్, నారాయణగూడ ఫ్లైఓవర్, Y జంక్షన్, హిమాయత్ నగర్ నుంచి లిబర్టీ వైపు మళ్లించనున్నారు.మరోవైపు దిల్ సుఖ్ నగర్ నుంచి వచ్చే గణేష్ శోభాయాత్రలను,INS సదన్, సైదాబాద్, చంచల్ గూడ నుంచి వచ్చే ఊరేగింపుతో నల్గొండ ఎక్స్ రోడ్డులో కలుస్తుందని చెప్పారు. అక్కడి నుంచి మూసారాంబాగ్ , అంబర్ పేట్ వైపు వెళ్లనున్నాయి. తార్నాక వైపు వచ్చే విగ్రహాలు OU డిస్టెన్స్ ఎడ్యూకేషన్ రోడ్డు, అడిక్ మెట్ వైపుమీదుగా విద్యానగర్ , ఫీవర్ హాస్పిటల్ దగ్గర ఊరేగింపు చేరుతుందని చెప్పారు.



ఇక ఉప్పల్ నుంచి రామంతాపూర్, శ్రీరమణ జంక్షన్, ఛే నంబర్ మీదుగా గణేష్ శోభయాత్రలు... తిలక్ నగర్, విద్యానగర్ జంక్షన్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్ పుర జంక్షన్ మీదుగా వెళ్లి నారాయణగూడ YMCAకూడలికి చేరుకుంటాయి. ఇక్కడి వాటిని ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచే వచ్చే ఊరేగింపుతో కలపనున్నారు.రేతిబౌలి, మోహిదీపట్నం వైపు నుంచి వచ్చే విగ్రహాలను మాసబ్ ట్యాంక్, అయోధ్య జంక్షన్ మీదుగా... నిరంకారి భవన్, ద్వారకా హోటల్ జంక్షన్, ఇక్బాల్ మినార్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ కు చేరుకుంటుందని చెప్పారు. టప్పాచబుత్ర, ఆసిఫ్ నగర్ ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలు సీతారాంబాగ్, వోల్గా హోటల్ ఎక్స్ రోడ్, గోషా మహల్, మాలకుంట కూడలి మీదుగా వెళ్లి ఎంజేఎం వద్ద ప్రధాన ఊరేగింపులో కలవనున్నాయి.ఎర్రగడ్డ నుంచి వచ్చే గణేష్ శోభాయాత్రలు %ూ=% నగర్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ మీదుగా మోహిదీపట్నం నుంచి వచ్చే ఊరేగింపు నిరంకారి భవన్ వద్ద చేరి, ఎన్టీఆర్ మార్గ్ వరకు చేర్చనున్నారు. ఈ రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వాహనదారులు సహకరించాలని సీపీ కోరారు.









కుత్బుల్లాపూర్ సూరారం కాలనీ జై బీమ్ నగర్, రాజలా స్వామి నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద సోమవారం అన్నదానం కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత వారాల వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ముందుగా ఆ దేవదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.. నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు వహించాలని, అధికారుల సూచనలకు అనుగుణంగా వ్యవహరించాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు వారాల వినోద్ కుమార్ సూచించారు.. ఎలాంటి దుర్ఘటనలకు తావి ఇవ్వకుండా, వినాయకుని విగ్రహం నిమజ్జనంలో క్రేన్ లకు దూరంగా ఉండాలని, నిబంధనలు పాటించి, ప్లాస్టిక్ వ్యర్థాలను చెరువులో పడేయకుండా చూడాలన్నారు.. అనంతరం ముఖ్య అతిథి వారాల వినోద్ కుమార్‌ను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.. కార్యక్రమంలో జై భీమ్ నగర్ ప్రెసిడెంట్ భాస్కర్, లక్ష్మణ్ కుమార్, దొండ రాజు, మైసయ్య గౌడ్.. రాజలస్వామి నగర్‌లో వినాయక అసోసియేషన్ శ్రీనివాస్ వాలిబాయ్ తదితరులు పాల్గొన్నారు..

పెన్ పవర్ న్యూస్, జీడిమెట్ల, సెప్టెంబర్ 16:

